# సుందరి సుబ్రహ్మణ్యం

## నవ్వుల కథలు

రెండవ భాగము



సి.ఎన్. నాగేశ్వర రావు

సి.ఎల్. రాజకుమారి

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | షాంపూ | 1 |
| 2. | తలకు నూనె | 4 |
| 3. | జడ | 8 |
| 4. | మత మార్పిడి | 11 |
| 5. | అనుమానం | 17 |
| 6. | హ్యాండ్ వాష్ | 21 |
| 7. | ఆఫీస్ టూర్ | 25 |
| 8. | వంట | 33 |
| 9. | జిమ్ | 42 |
| 10. | చెత్త | 47 |
| 11. | రహస్య పేటిక | 52 |
| 12. | పాత చెప్పులు | 59 |
| 13. | చిల్లు బకెట్ | 64 |
| 14. | మేలు | 69 |
| 15. | దారి దొంగలు | 72 |
| 16. | లావు | 76 |
| 17. | వశీకరణ ఉంగరం | 81 |
| 18. | రాశి ఫలాలు | 87 |
| 19. | రాజయోగం | 94 |
| 20. | చేతి వాచీ | 98 |
| 21. | మట్టి | 102 |
| 22. | ఫోన్ కాల్ | 105 |
| 23. | కాస్మోటిక్స్ | 110 |
| 24. | క్యాబ్ జర్నీ | 119 |
| 25. | అదృశ్య కరణి | 122 |

# 1. షాంపూ

(సుబ్రహ్మణ్యం హాల్లో కూర్చుని పేపరు చదువుతూ వుంటాడు)

శ్రా : (ప్రవేశిస్తూ) నాన్నగారండీ! నాన్నగారండీ!

సు : (అనుమానంగా చూసి) ఏమిటి?

శ్రా : నాకీరోజు చాలా సంతోషంగా ఉంది.

సు : ఎందుకో?

శ్రా : నేనూ మీ అంతదాన్ని ఐపోయినందుకు.

సు : ఎలా?

శ్రా : ఈ రోజు సాయంత్రం స్నానానికని బాత్‌రూంలోకి వెళ్ళాను. తీరా తల మీద నీళ్ళు పోసుకుని, తడుపుకున్నాక చూస్తే షాంపూ లేదు. అమ్మ కోసం కేకవేసాను. ఆమె పలకలేదు. ఏం చెయ్యాలా అని ఆలోచిస్తుంటే, అక్కడే వాడి పడేసి వున్న షాంపూ సేచెట్లు కనిపించాయి. వాటిని పిండితే కొంచెం ఐనా షాంపూ రాకపోతుందా అని, ఒక్కొక్కటీ తీసి పిండి చూసాను. కాని ఒక్కదాన్లో నుండి కూడా ఒక్క బొట్టు కూడా పడలేదు.

సు : ఐతే?

శ్రా : షాంపూ లేదని చిరాకు కలిగినా, షాంపూలో ఒక్క బొట్టుకూడా మిగలకుండా వాడుతున్నానని తెలుసుకొని పొంగిపోయాను. నా పొదుపు మీద నాకే ఆశ్చర్యం కలిగింది.

సు : (అదోలా చూసి) ఇంతకూ తలస్నానం ఎలా చేసావు?

# 2. తలకు నూనె

(చేతిలో గుడ్డొకటి పట్టుకొని హాల్లో ఫొటోలు తుడుస్తూ వుంటుంది సుందరి. ఏదో అస్పష్టంగా గొణుక్కుంటూ, చిరాకు పడుతూ, అటూ యిటూ పచార్లు చేస్తూ వుంటాడు సుబ్రహ్మణ్యం. శ్రావ్య ప్రవేశిస్తుంది. సుబ్రహ్మణ్యం నిష్క్రమిస్తాడు)

శ్రా : (సుందరి దగ్గరకు వచ్చి) ఏమిటి సంగతి, మీ ఆయనగారు చిటపట లాడిపోతున్నారు? ఎవరిమీద కోపం?

సుం : మనమీద కాదులే అమ్మ.

శ్రా : మరి?

సుం : ఆయన మీద ఆయనే చిరాకు పడుతున్నారు.

శ్రా : ఎందుకు?

సుం : తలకు నూనె రాసుకున్నారు.

శ్రా : తలకు నూనె రాసుకుంటే చిరాకెందుకు?

సుం : అప్పుడే తలకు నూనె రాసుకొని, ఆ విషయం మర్చిపోయి వెంటనే రెండోసారి తలకు నూనె రాసుకున్నారట. నూనె వేష్టయిపోయిందని ఓ తెగ ఫీలైపోతున్నారు.

శ్రా : తలకు రెండుసార్లు నూనె రాసినట్టు లేదే!

సుం : నాలుగుమార్లు రాసినా ఆ తలకు నూనె రాసినట్టు కనబడదు.

శ్రా : అదెట్లా!

సుం : ఆయన రాసుకునేది ఒక చుక్కేగా!

# 3. జడ

(సుందరి గదిలో వస్తువులు సర్దుతూ వుంటుంది. దడదడ తలుపు బాదిన చప్పుడు, 'అమ్మా, అమ్మా' అని కేకలు వినిపిస్తాయి. సుందరి వెళ్ళి తలుపు తీస్తుంది)

శ్రా : (విసురుగా ప్రవేశిస్తూ) అమ్మా, త్వరగా 50 రూపాయలు యివ్వు.

సుం : (ఆశ్చర్యంగా) ఎందుకే అంత కంగారుగా వున్నావు, ఏమయ్యింది, డబ్బులెందుకు?

శ్రా : అబ్బ, ప్రశ్నలు వేసి చంపకు. త్వరగా డబ్బులు యివ్వు, బయట ఆటో నిలబడి వుంది. తర్వాత అన్నీ వివరంగా చెబుతాను.

సుం : (డబ్బులు యిస్తుంది. శ్రావ్య డబ్బులు తీసుకొని బయటకు వెళ్ళి తిరిగి ప్రవేశిస్తుంది) అసలేమయ్యిందే, ఆటోలో ఎందుకు వచ్చావు? కాలేజీకని కదా బయలుదేరావు, కాలేజీకి వెళ్ళలేదా?

శ్రా : (గటగట గ్లాసుడు మంచినీళ్ళు తాగి, సోఫాలో కూర్చుంటూ) అమ్మా, ఈరోజు ఎంత ఘోరం జరిగిపోయిందో తెలుసా?

సుం : (ఆదుర్దాగా) ఏమయ్యిందమ్మా?

శ్రా : అసలేంజరిగిందంటే, రోజూలాగే కాలేజీకి ఆర్.టి.సి. బస్సులో బయలుదేరాను. మా ఫ్రెండు మాధవి కూడా వచ్చి నా ప్రక్కనే కూర్చుంది. బస్సు కొంచెం దూరం వెళ్ళేటప్పటికల్లా బస్సంతా ప్రయాణీకుల్తో నిండిపోయింది. అంతా రణగొణ ధ్వనిగా వుంది.

# 4. మత మార్పిడి

(చిన్న తాయారు, సుందరి, శ్రావ్య పండగ హడావుడిలో వుంటారు. సుబ్రహ్మణ్యం మార్నింగ్ వాక్ నుండి అప్పుడే వస్తాడు.)

సు : (సుందరిని వుద్దేశించి) మీరేమీ అనుకోకపోతే మీకు నేనొక్క విషయం చెప్పాలనుకుంటున్నాను.

సుం : ఏమిటండి!

సు : నేను మతం మారాలనుకుంటున్నాను.

సుం : మతం మారటం ఏమిటి!

సు : నేను వేరే మతం తీసుకోవాలనుకుంటున్నాను.

సుం : వేరే మతమా!

సు : ఔను. వేరే మతమే.

సుం : ఎందుకు!

సు : నేను హిందూ మతంతో విసిగిపోయాను.

సుం : అదెలా!

సు : ఇదేం మతమో, వారానికొక పండగ. సంవత్సరమంతా ఎప్పుడు చూసినా పండగలే. కొన్ని పండగలు ఒక్క రోజే వుంటాయి. కొన్ని వారాల తరబడి, నెలల తరబడి వుంటాయి. ఒక్కో దేవుడికో పండగ. ఒక్కో గుళ్లో ఒక పండగ. ఈ పండగలూ పబ్బాలూ చూసి చూసి నా మనసు కకావికలం ఐపోతుంది.

సుం : మీరెందుకు అంత బాధపడిపోతున్నారు! పండగ వస్తే సంతోషించే వాళ్లను చూసాను కాని, మీలా బాధపడేవాళ్లను చూడలేదు.

సు : వేరే వాళ్ల ప్రస్తావన వద్దు. ఈ హిందూ పండగలు యిన్ని చెయ్యడం నేను సహించ లేకపోతున్నాను.

# 5. అనుమానం

(సుబ్రహ్మణ్యం ఫోన్ దగ్గర కూర్చొని వుంటాడు. తలుపు బాదిన చప్పుడు విని, ఉలిక్కిపడి లేచి వెళ్లి తలుపు తెరుస్తాడు. సుందరి చేతిలో బ్యాగ్ ఒకటి పట్టుకొని ప్రవేశిస్తుంది)

సు : (ఆశ్చర్యంగా) అదేమిటి హఠాత్తుగా ఊడిపడ్డావు!

సుం : ఏం! నేనింత తొందరగా వచ్చేస్తాననుకోలేదా!

సు : ప్రొద్దుట నువ్వు ఫోన్లో చెప్పిన దానిని బట్టి, నువ్వింకా మధ్యాహ్నానికి గాని రావనుకున్నాను.

సుం : వెంటనే బయలుదేరి వచ్చేద్దామనుకున్నాను, వచ్చేసాను.

సు : రావటానికంటే ముందు బయలుదేరుతున్నాను అని చెప్పొచ్చుగద.

సుం : కావాలనే ముందు చెప్పలేదు.

సు : ఎందుకు?

సుం : హఠాత్తుగా వచ్చి చూస్తే మీరెలా వున్నారో తెలుస్తుందని.

సు : ముందే చెబితే!

సుం : మీరు సర్దుకొని జాగ్రత్త పడతారుగా.

సు : అంత అనుమానమా!

సుం : అనుమానం కాదు. జాగ్రత్త.

సు : ఐనా నీకొక్క విషయం చెప్పాలనుకుంటున్నాను.

సుం : ఏమిటి?

సు : నన్నొక్కడ్నీ యింట్లో విడిచిపెట్టి ఎప్పుడూ బైటకు వెళ్లకు.

సుం : ఎందుకు?

# 6. హ్యాండ్ వాష్

(సుందరి, సుబ్రహ్మణ్యం, చిన్నతాయారు, హాల్లో, సోఫాల్లో కూర్చొని, కాఫీలు తాగుతూ వుంటారు. శ్రావ్య వాష్ బేసిన్ దగ్గర వుంటుంది)

శ్రా : (గట్టిగా) అమ్మా!

సుం : ఏం అమ్మా!

శ్రా : హ్యాండ్ వాష్ ఐపోయింది.

సుం : అదెప్పుడో ఐపోయింది

శ్రా : ఐపోతే కొత్తది పెట్టవా?

సుం : కొంటే కదా పెట్టేది.

శ్రా : ఎందుకు కొనలేదు?

సుం : 'హ్యాండ్ వాష్ లిక్విడ్ చేసే పని సబ్బు చేస్తున్నప్పుడు, హ్యాండ్ వాష్ ఎందుకూ దండగ' అని మీనాన్నగారు అంటే కొంటం మానేసాను.

శ్రా : మరీ ఖాళీ హ్యాండ్ వాష్ బాటిల్ ఎందుకు యీ వాష్ బేసిన్ మీద, తీసవతల పడెయ్యక!

సుం : మీ నాన్నగారుంచమన్నారు.

శ్రా : ఎందుకో?

సుం : దాన్ని రీఫిల్ చెయ్యటానికి.

శ్రా : ఓహో, రీఫిల్ పేక్ తెచ్చి దాన్ని ఫిల్ చేస్తారా!

సుం : సారీ.

శ్రా : అదేం అలా అన్నావు?

# 7. ఆఫీస్ టూర్

(సుందరి గదిలోకి ప్రవేశించి, చుట్టూ ఒక మారు చూసి, నుదుట మీద వేళ్ళతో అసహనంగా కొట్టుకుంటుంది)

సుం : (సాలోచనగా) ప్రొద్దుటే ఎక్కడకు వెళ్ళిపోయారబ్బా! వాకింగుకు కూడా వెళ్లి వచ్చేసారే! (ప్రవేశద్వారం దగ్గరికి వెళ్ళి కేక వేస్తుంది) ఏమండీ ఏమండీ!

సు : (ప్రవేశిస్తూ) ఏం అలా కేకలు పెడుతున్నావు?

సుం : (చిరు కోపంగా) మళ్లీ ఎక్కడకు వెళ్ళిపోయారా అని చూస్తున్నాను.

సు : ఓహెూ! వెతుక్కుంటున్నావా?

సుం : (మూతి తిప్పి) ఔను. ఈ రాజమహల్లో ఎక్కడ తప్పిపోయారో అని వెతుక్కుంటున్నాను.

సు : నాపెళ్లాం ఎక్కడ వుంటే అదే నాకు రాజమహలు.

సుం : ఆ! చాల్లెండి సంబరం. అందరూ మేడల మీద మేడలు కట్టు కుంటున్నారు. పైన ఒక గది వెయ్యమంటే వెయ్యలేకపోతున్నారు గాని, యిది రాజమహల్ అంటున్నారు.

సు : ఇంతకూ యిలా సాధించటానికేనా పిలిచావు?

సుం : ఆ! బాగా గుర్తు చేసారు. మీతో మాటలకు దిగితే, పిచ్చిదాన్ని, ఏం మాట్లాడాలనుకొని వచ్చానో ఆ విషయమే మర్చిపోతాను. ఇంతకూ కదలకుండా వచ్చి కూర్చోండి. ఎవరు పిలిచినా బైటకు వెళ్ళవద్దు.

# 8. వంట

(సుబ్రహ్మణ్యం క్రింద చాపమీద కూర్చొని, చుట్టూ పుస్తకాలు కాగితాలు పెట్టుకొని ఏదో వ్రాసుకుంటూ వుంటాడు)

సుం : (ప్రవేశించి తను కూడా చాపమీద కూర్చొని) ఏం వ్రాస్తున్నారండి శ్రీవారు?

సు : ఆ ఏదో పిచ్చి రాతలు వ్రాసుకుంటున్నాను.

సుం : మీకేంబాబు! పిచ్చి వ్రాతలు వ్రాయటం ఏం? గొప్ప గొప్ప గ్రంథాలే వ్రాస్తూ వుంటారు.

సు : (అనుమానంగా) ఐనా నువ్వు ఎందుకు వచ్చినట్టు?

సుం : ఆ! ఊరికే మా ఆయనగారు ఏం చేస్తున్నారబ్బా అని చూట్టానికి వచ్చాను.

సు : ఎలా వచ్చావు?

సుం : అదేమిటి! తలుపు తోసుకొని వచ్చాను.

సు : తలుపు తోసుకురావటం ఏమిటి? నేను లోపలి నుండి తలుపు గడియ పెట్టాగదా!

సుం : బహుశా తలుపు గడియ పెట్టాలి అని అనుకొని వుంటారు. కాని మర్చిపోయి ఉంటారు. లేకపోతే నేనేమైనా గాలినా ధూళినా, తలుపు వేసి వుంటే లోనికి వచ్చి వాలటానికి.

సు : (తలగోక్కుంటూ) అదే ఐవుండవచ్చు. లేకపోతే నువ్వెలా లోనికి వచ్చుంటావు. ఐనా ఈ మధ్య నాకు బాగా మతిమరుపు ఎక్కువైపోతుంది.

# 9. జిమ్

(సుబ్రహ్మణ్యం అద్దం ముందు నిలబడి, తల దువ్వుకొని, అద్దంలోకి చూసుకుంటూ మీసం మెలేస్తూ వుంటాడు. సుందరి ప్రవేశిస్తుంది)

సుం : (పలకరింపుగా) ఎక్కడికండి శ్రీవారు, ప్రొద్దుటే బయలుదేరుతున్నారు?

సు : ఏం అన్నీ నీకు చెప్పే చెయ్యాలా?

సుం : ఆ అలా కాదనుకొండి గాని ప్రొద్దుటే అద్దం ముందు నిలబడి ముస్తాబవుతూ వుంటే ఎక్కడికబ్బా అని డౌటొచ్చి అడిగాను అంతే.

సు : (మళ్లీ మీసం మెలివేస్తూ) ఈ రోజు నుండి ఓ క్రొత్త సుబ్రహ్మణ్యంను చూడబోతున్నారు.

సుం : అదేంటండోయ్, ఆశ్చర్యంగా మాట్లాడుతున్నారు! కొత్త సుబ్రహ్మణ్యంను చూడటం యేమిటి?

సు : నన్ను చూసి ఎవ్వరూ భయపట్టంలేదు. అందుకే...

సుం : ఆ అందుకే!

సు : జిమ్‌కు వెడుతున్నాను.

సుం : జిమ్‌కా!

సు : ఔను జిమ్‌కే.

సుం : ఎందుకు?

సు : అతి తెలివిగా మాట్లాడుతున్నాననుకోకు. జిమ్‌కు ఎందుకు వెళ్ళతారు? బోడీ బిల్గింగుకు.

సుం : బోడీ బిల్డింగుకా?

సు : ఎందుకంత ఆశ్చర్యపోతున్నావు? బోడీ బిల్డింగుకే.

సుం : బోడీ బిల్డింగెందుకండి?

సు : ఆహ్వా! కండలు పెంచటానికి.

సుం : కండలెందుకు పెంచటం?

# 10. చెత్త

(శ్రావ్య యింట్లో వున్న వస్తువులన్నీ శుభ్రం చేస్తూ పనికిరాని చెత్తంతా ఒక పక్కన పోగుపెడుతుంది. సుందరి ప్రవేశిస్తుంది)

సుం : (గాబరాగా) ఏం చేస్తున్నావే శ్రావ్యా!

శ్రా : కనబట్టం లేదూ, ఇల్లంతా శుభ్రం చేసి పనికిరాని చెత్తంతా తీసి బైట పడేస్తున్నాను.

సుం : (ఖంగారుగా) అమ్మో! ఎంత పని చేసావే!

శ్రా : ఎందుకు అలా ఖంగారు పడిపోతున్నావు!

సుం : నీకు తెలీదు. మీ నాన్నగారొస్తే పెద్ద గొడవైపోతుంది.

శ్రా : చెత్త తీసి పడేయటం కూడా తప్పే!

సుం : ముమ్మాటికీ తప్పే.

శ్రా : ఎందుకలా అన్నావు?

సుం : పూర్వానుభవం.

శ్రా : ఏమయిందేం!

సుం : ఇంతకు ముందు యిలాగే ఒక రోజు యింట్లో చెత్త పేరుకు పోయిందని చెత్తంతా తీసి బైటపడేసాను.

శ్రా : ఐతే ఏమయ్యింది?

సుం : ఏం కావటం ఏమిటి? ఆరోజు సాయంత్రం, మీ నాన్నగారు వచ్చి నాతో పెద్ద గొడవ పెట్టుకున్నారు.

శ్రా : చెత్త తీసి పడేసినందుకే!

# 11. రహస్య పేటిక

(సుందరి పని చేసుకుంటూ వుంటుంది. శ్రావ్య ప్రవేశిస్తుంది)

శ్రా : అమ్మా!

సుం : చెప్పమ్మా!

శ్రా : నా మంచం క్రింద వుంచిన పెట్టేమిటే? నేను పుట్టినప్పటి నుండీ అది అక్కడే వుంది.

సుం : దాని గొడవ నీకెందుకు?

శ్రా : నా మంచం క్రింద వుంది కాబట్టి అడుగుతున్నాను.

సు : దాని విషయం ప్రస్తావించకు.

శ్రా : ఎందుకు?

సుం : అది ఒక రహస్య పేటిక.

శ్రా : అదేమైనా మరకత మంజూషా!

సుం : అలాంటిదే.

శ్రా : అందులో ఏమైనా మణి, మాణిక్యాలు దాచి వుంచావా?

సుం : అంతకంటే విలువైనవే.

శ్రా : అంత విలువైనవైతే బ్యాంకు లాకరులో పెట్టుకోవచ్చు కద.

సుం : అవి లాకరులో పెట్టుకునే వస్తువులు కాదు.

శ్రా : మరింట్లో వుంటే, ఏ దొంగల చేతుల్లోనో పడితే!

సుం : అవి దొంగలకు ఉపయోగపడవు.

శ్రా : విలువైనవి అంటున్నావు, దొంగలకు ఉపయోగపడవు అంటున్నావు, అసలేమిటీ ఆ వస్తువులు?

# 12. పాత చెప్పులు

(సుందరి ఇల్లు ఊడుస్తూ వుంటుంది. శ్రావ్య ప్రవేశిస్తుంది)

శ్రా : ఏమిటి, నాన్నగారు గదిలో ఒక్కరూ ఏమీ చెయ్యకుండా కూర్చున్నారు!

సుం : ఆయన మూడ్ బాగులేదమ్మ.

శ్రా : ఏమయ్యింది?

సుం : ఆయన చెప్పులు తెగిపోయాయి.

శ్రా : అంత మాత్రానికే మూడ్ పాడు చేసుకోవాలా!

సుం : ఆయన తత్వం అంత.

శ్రా : ఇంతకూ ఏం జరిగిందో కొంచెం వివరంగా చెప్పు.

సుం : ప్రొద్దుటే వాకింగ్‌కు వెళ్లారు. దార్లో చెప్పులు తెగిపోయాయి.

శ్రా : పాపం ఎక్కడైనా కుట్టించుకోవలసింది.

సుం : కుట్టించుకోవటానికి చెప్పులు కుట్టేవాడి దగ్గరకు వెళ్లారు.

శ్రా : చెప్పులు కుట్టించుకున్నారా!

సుం : లేదు.

శ్రా : ఎందువల్ల?

సుం : చెప్పులు చూసీ చూట్టంతోనే, చెప్పులు కుట్టేవాడు 'ఈ చెప్పులు కుట్టను' అన్నాడట.

శ్రా : అలా ఎందుకన్నాడు?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sundari+Subrahmanyam+Navvula+Kathalu+Rendava+Bhagamu**

* * *